TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :108 prajadivvs57@gmail. com గురువారం, ఫిబ్రవరి-12 , 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-





# మున్సిపల్ పోలింగ్ ప్రశాంతం

## డిజిపి శివధర్ రెడ్డి

రాష్ట్రంలోని ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సి పాలిటీల్లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ బి.శివధర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం తన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి శాంతిభద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం. భగవత్‌తో కలిసి ఆయన రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ విధానం ద్వారా పర్యవేక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,203 పోలింగ్ స్టేషన్లను కవర్ చేస్తూ భారీ ఎత్తున భద్రతను కల్పించామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఓటర్లకు సేవలు చేయడంలో పోలీసులు చూపిన మానవత్వాన్ని డిజిపి అభినందించారు.





మార్చి 7 వరకు....

## ఏపీ అసెంబ్లీ సమావేశాలు

14న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి కేశవ్

15,16. సెలవులు..

17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ

24, 25, 26 తేదీల్లో క్రీడాపోటీలు

బిఎసి సమావేశంలో నిర్ణయం

2

వైకాపా హాజరుపై

## స్పీకర్ ఛలోక్తులు

11 మంది ఎమ్మెల్యేలు,

11 నిమిషాల హాజరు

11వ తేదీన వాకౌట్

తిరుమల లడ్డూ గోవిందా అంటూ వైసీపీ నినాదాలు

# భారత్‌ను... అమ్మకానికి పెట్టిన బిజెపి

## మనం ఏ దేశాల నుండి చమురు కొలుగోలు చేయాలన్నది అమెరికా నిర్ణయిస్తుందా..!



అమెరికాకు మేలు కలిగించేలా వాణిజ్య ఒప్పందం

ఎన్‌స్టీన్ ఫైల్స్‌లో అనిల్ అంబానీ, హర్దీప్ పురిల ప్రస్తావన

నేడు వారు జైలులో ఎందుకు లేరని అడగాలని అనుకుంటున్నాను

ప్రపంచస్థాయి పరిణామాలకు అనుకూలంగా లేని బడ్జెట్

బడ్జెట్ చర్చలో రాహుల్ వ్యాఖ్యలపై గందరగోళం

అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందే తప్ప, భారత్‌కు దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ లోకసేభలో మాట్లాడారు. తన ప్రసంగంలో వాణిజ్య ఒప్పందంతో పాటు ఏఐ ప్రభావం వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రపంచంలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించ లేదన్నారు. ప్రపంచమంతా ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావంతులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా, డేటా లేకుండా ఏఐ ఏవి చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. అమెరికా కంపెనీల ..మిగతా 2లో



## ప్రతిపక్షం లేదని... అసెంబ్లీలో

# ఆవు కథలు చెప్పొద్దు

సమావేశాలకు వచ్చే ముందు ప్రిపేర్ అయ్యి రావాలి

24 అజెండా అంశాలకు కేబినేట్ ఆవెదం

నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు అనుమతి

గాజువాక పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ

మంత్రులు ఎమ్మెల్యేలకు చంద్రబాబు వార్నింగ్

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై.. 24 అజెండా అంశాలపై చర్చించి ఆవెదం తెలిపింది. నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆవెదం లభించింది. భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆవెదం తెలిపింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరచుకున్న ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకు పొడిగించేందుకు క్యాబినెట్ ఆవెదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం ..మిగతా 2లో

# కెసిఆర్‌కు భయపడుతున్న రేవంత్

ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌కు చిత్తశుద్ధి కరువు

యూరియాను బ్లాక్ లో అమ్ముకుంటున్న కాంగ్రెస్ నేతలు

కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపణలు

2

## కాంగ్రెస్ దర్శకత్వంలో

# పని చేస్తున్న పోలీసులు

2

బిజెపి కార్యకర్తలపై బెదిరింపులు దాడులు

మా కార్యకర్తలు తిరగబడితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి

స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు

బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్రరావు, కిషన్ రెడ్డి మండిపాటు











## బాధ్యతలు స్వీకరించిన... జలమండలి

# ఆపరేషన్ డైరెక్టర్లు

కొత్త రీజియన్లలో ముగ్గురు ఆపరేషన్ డైరెక్టర్లు

12 జోన్లకు ఇంచార్జి సీజీఎంల నియామకం

జలమండలిలో ఆపరేషన్ డైరెక్టర్లుగా ముగ్గురు అధికారులు బుధవారం ఆయా జలమండలి కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరితో పాటు మొత్తం 12 జోన్లకు ఇంచార్జ్ చీఫ్ జనరల్ మేనేజర్లు సైతం పదవీ బాధ్యతలు చేపట్టారు. జలమండలి పరిధిని కోర్ అర్బన్ రీజియన్ వరకు పునర్విభజన విస్తరణలో భాగంగా మూడు రీజియన్స్ గా విభజించడంతో పునర్వ్యవస్థీకరణ భాగంగా పరిపాలన సౌలభ్యం కోసం జలమండలిని కొత్తగా హైదరాబాద్ రీజియన్, సైబరాబాద్ రీజియన్, మల్కాజిగిరిలు రీజియన్ లలో మూడు ఆపరేషన్స్ ..మిగతా 2లో



## ముగిసిన పోలింగ్

# 73 శాతం ఓటింగ్

చౌటుప్పల్ మున్సిపాలిటీలో 91.91 శాతం

అత్యల్పంగా నందికొండలో 59.68 శాతం

ఫిబ్రవరి 13 న ఓట్ల లెక్కింపు

తెలంగాణలో స్వల్ప చెదురు మదురు ఘటనలు మినహా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడా చిన్న చిన్న ఘర్షణలు తప్ప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నకిలీ ఓటింగ్ ప్రయత్నాలు, అధికార దుర్వినియోగం, డబ్బు పంపిణీ, అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు ..మిగతా 2లో



# ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం రేవంత్


## వివిధ జిల్లాలలో మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు ఓటు హక్కును వినియోగించుకున్నారు











2

# భారత్‌ను... అమ్మకానికి పెట్టిన బిజెపి

**మొదటి పేజీ తరువాయి...**

కోసం ట్యాక్స హాలిడే ప్రకటించిందని రాహుల్ గాంధీ అన్నారు.మన దేశం ఏ దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తున్నారు. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. గతంలో భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త అనీల్ అంబానీ పేరు వచ్చినా,ఎందుకు జైలులో పెట్టలేదని లోకసేభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వ్యాపారవేత్త అనీల్ అంబానీ ఎందుకు జైలులో లేదని నేను అడగాలనుకుంటున్నాను దీనికి కారణం ఆయన పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉంది.



అతన్ని (అనీల్ అంబానీ) ఎప్‌స్టీన్‌కు పరిచయం చేసిన హర్‌దీప్ పూరిని కూడా నేను ఒకటి అడగాలనుకుంటున్నాను. అతన్ని ఎవరు పరిచయం చేశారో నాకు తెలుసు. హర్దీప్ పూరికి అతన్ని ఎవరు పరిచేశారో తెలుసు‘ అని అన్నారు. పరోక్షంగా రాహుల్ వెడీనుద్దేశించి వ్యాఖ్యానించారు. బ్జడెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి ప్రస్తావన తీసుకురాగా స్పీకర్ స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్‌సింగ్ పూరీ పేర్లను ప్రస్తావించడంపై రవిశంకర్ ప్రసాద్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. దీంతో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని స్పీకర్ ఆదేశించారు. బ్జడెట్ గురించి మాత్రమే మాట్లాడాలని స్పీకర్ సూచించారు. పలుమార్లు రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించగా అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమెరికాకు తలొగ్గి డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించి తన ప్రసంగాన్ని ముగించారు.

## శైవ క్షేత్రాలకు ఆర్టీసీ బస్సులు

### ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం

### 43 శైవ క్షేత్రాలకు 2,243 స్పెషల్ సర్వీసులు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. శివరాత్రి సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు రవాణాపరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ నెల 15న మహా శివరాత్రి పండుగ ఉండటంతో ఈనెల 14 నుంచి 16 వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ప్రధానంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71 స్పెషల్ సర్వీసులు నడవనున్నాయి. అదేవిధంగా కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్‌లు, తాగునీటితోపాటు పబ్లిక అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 1.5 టైమ్స్ వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్ టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 14 నుంచి 16వ తేది వరకు (మూడు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 15వ తేదీ నుంచి 17 తేదీ వరకు (మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేస్తుంది. శివరాత్రి ఆపరేషన్స్‌పై ఉన్నతాధికారులతో సంస్థ వీసీ, ఎండీ వై నాగిరెడ్డి ఇప్పటికే సవిక్ష నిర్వహించారు. శివరాత్రి పండుగకు శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. గత శివరాత్రి కంటే ఈసారి 208 బస్సులను అదనంగా సంస్థ నడుపుతోంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేసింది. మహాశివరాత్రి స్పెషల్‌బస్సుల్లో (పల్లె వెలుగు, ఎక్స ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్సప్రెస్ బస్సుల్లో) రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం మహిళలకు యథావిధిగా ఉచిత రవాణా సదుపాయం అమల్లో ఉంటుంది. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని, టికెట్ల బుకింగ్ ను వెబ్‌సైట్లో బుక చేసుకోవచ్చని, మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040- 234500 332లలో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

## ముగిసిన పోలింగ్ 73 శాతం ఓటింగ్

**మొదటి పేజీ తరువాయి...**

పలు ప్రాంతాల్లో ఆరోపణలు చేశారు. కొన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య ఘర్షణలు జరిగినప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొంది.తుది పోలింగ్ శాతం 73.01 గా ఎన్నికల సంఘం అంచనా వేసింది. మెదట 116 మునిసిపాలిటీలు, ఏడు మునిసిపల్ కార్పొరేషన్లలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. 2,996 వార్డులలో ఎన్నికలు జరిగాయి. మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం పోలింగ్ శాతం 62.55 శాతంగా ఉంది. 3.26 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఏడు కార్పొరేషన్లలో 66.05 శాతం, 116 మున్సిపాలిటీల్లో 75.88 శాతం ఓటింగ్ నమోదైంది. చౌటుప్పల్ మున్సిపాలిటీలో 91.91 శాతం అత్యధికంగా నమోదవగా, అత్యల్పంగా నందికొండలో 59.68 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇక కార్పొరేషన్లలో అత్యధికంగా నల్గొండలో 77.36 శాతం, అత్యల్పంగా నిజామాబాద్‌లో 59.12 శాతం ఓట్లు పడ్డాయి. 72.63 శాతం పురుష ఓటర్లు, 73.39 శాతం మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫిబ్రవరి 13వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది.పోలింగ్ వేగం పుంజుకుంటున్న కొద్దీ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలు చెలరేగాయి. కరీంనగర్ పట్టణంలోని 58వ డివిజన్‌లో ఒక ఓటరు తన ఓటు ఇప్పటికే వేసినట్టుగా ఫిర్యాదు చేయడంతో పోలింగ్ స్టేషన్ వద్ద రెండు గ్రూపులు ఘర్షణ పడ్డాయి. పోలీసులు లాఠీచార్జ్ చేశారు. నాగర్ కర్నూల్‌లోని 15వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు బోగస్ ఓటింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.బీజేపీ అభ్యర్థిని పోలింగ్ కేంద్రం నుండి బయటకు పంపిన తర్వాత బీజేపీ ఎంపి ధర్మపురి అరవింద్ పోలింగ్ కేంద్రంలో పోలీసు అధికారులపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.మరోవైపు సంగారెడ్డి మున్సిపాలిటీలోని పోలింగ్ కేంద్రం దగ్గర చోటుచేసుకున్న ఉద్రిక్తతలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డిపై కేసు నమోదు చేసి, నివేదిక ఇవ్వాలని ఎస్పీకి ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చింది. ఓటర్ల మనోభావాలు దెబ్బతినేలా జగ్గారెడ్డి వ్యాఖ్యలు చేశారని ఎస్‌ఈసీ అభిప్రాయపడింది. ఎన్నికల కమిషన్ చర్యలపై జగ్గారెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ దొంగ ఓట్లపైనే తాను ప్రశ్నించానని వివరణ ఇచ్చారు.


## మార్చి 7 వరకు.... ఏపీ అసెంబ్లీ సమావేశాలు



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 7 వరకు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 14 ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. మార్చి 7వ తేదీ వరకు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతిరోజూ ఉదయం గం.9:00 నుంచి మధ్యాహ్నం గం.1:30 వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 14న బడ్జెట్ సమావేశం నిర్వహించనుంది. 15, 16న సెలవులు కాబట్టి 17, 18వ తేదీల్లో బడ్జెట్‌పై చర్చ, 18న రాష్ట్ర పద్దుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరణ ఉంటుంది. 19వ తేదీ నుంచి 8 పనిదినాలు, డిమాండ్ల గ్రాంట్లపై అసెంబ్లీ బీఏసీ చర్చించనుంది ఈ నెల 28న శనివారం నాడు అసెంబ్లీ కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. మార్చి 1, 2, 3వ తేదీల్లో అసెంబ్లీకి సెలవు దినాలుగా నిర్ణయించింది. మార్చి 6, 7న బడ్జెట్‌పై మరోసారి చర్చించనున్నారు. ఆ తర్వాత అవసరం మేరకు అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలా వద్దా అనే విషయమై అసెంబ్లీ బీఏసీ నిర్ణయించనుంది. అసెంబ్లీ సమావేశాల్లో రోజూ జీరో అవర్ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. 17 రోజులపాటు అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. 15 ఆదివారం కాగా మహా శివరాత్రి తర్వాత రోజు 16న సెలవు ప్రకటించారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. మార్చి 1, 2, 3 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. మార్చి 6న అమరావతిలోనే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాలు ముగించాలని.. రోజూ జీరో అవర్ నిర్వహించాలని బీఏసీ భేటీలో నిర్ణయించారు. డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌పై 8 రోజుల పాటు చర్చ జరగనుంది. ఆరు ఆర్డినెన్స్‌లకు సభ ఆవెదం తెలపనుంది. సమావేశాల సందర్భంగా పలు కీలక చర్చలు, బిల్లుల ఆవెదం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వ విధానాలు, ఆర్థిక ప్రణాళికలపై ప్రతిపక్షం నుంచి తీవ్ర చర్చలు జరిగే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బ్జడెట్ సమావేశాల మధ్యలో ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలకు ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నట్లు సమాచారం. ఈసారి అసెంబ్లీ సమావేశాలు రాజకీయంగా, పరిపాలనా పరంగా కీలకంగా మారనున్నాయి.

## వైకాపా హాజరుపై స్పీకర్ ఛలోక్తులు





ఏపీ అసెంబ్లీ లాబీలో విడియాతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సరదా వ్యాఖ్యలు చేశారు. వైకాపా సభ్యులు గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభకు హాజరై కాసేపు నిరసన తెలిపి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో స్పీకర్ స్పందిస్తూ 11వ తేదీన 11 మంది 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు. అంతకుమించి ఎక్కువ సమయం లేరుగా అని వ్యాఖ్యానించారు. సభ్యులు సభా సంప్రదాయాలను పాటిస్తే మంచిదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. సభ ఆరంభమైన కాసేపటికే వైసీపీ సభ్యులు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌వెహన్ రెడ్డి సహా వైసీపీ ఎమ్మెల్యేలంతా 11 నిమిషాల వ్యవధిలోనే అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోయారు. తిరుమల లడ్డూ గోవిందా, గోవిందా అంటూ లాబీల్లో నినాదాలు చేశారు. ఈ సమయంలో జై జగన్ అనే నినాదాలని వైసీపీ సభ్యులు చేయగా. నినాదాలు చేయొద్దని జగన్ వారించినట్లు తెలుస్తోంది. జగన్ చెప్పిన వినకుండా మరింత బిగ్గరగా సభ్యులు అరిచారు. సరిగ్గా 10 గంటలకు అసెంబ్లీలోకి వైసీపీ సభ్యులు వెళ్లి, కేవలం 11 నిమిషాల పాటు నినాదాలు చేసి వైసీపీ సభ్యులు బయటకు వచ్చారు.

## అంబటిని వెంటాడుతున్న కేసులు

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసుల పరంపర కొనసాగుతోంది. అంబటిపై మరో పీటీ వారెంట్ జారీ చేయబడింది. సత్తెనపల్లి పోలీసులు నేడు ఆయనను కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ పీటీ వారెంట్ 2023లో సత్తెనపల్లిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల లక్కీ డ్రా లాటరీకి సంబంధించి జారీ చేశారు. పించన్ లబ్దిదారులలో 200 మందిని మినహాయించి, ఇతరులకు లక్కీ డ్రా టిక్కెట్లు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని గాదె వెంకటేశ్వర రావు, జనసేన జిల్లా అధ్యక్షుడు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నవెదు అయింది. గతంలో వైద్యకళాశాలల ప్రైవేటీకరణ విధానంపై ఆందోళన కేసులో అంబటికి బెయిల్ మంజూరు అయినప్పటికీ, ఈ కొత్త పీటీ వారెంట్ ద్వారా ఆయనపై మరింత విచారణ కొనసాగుతుంది. మున్సిపల్ సివిల్ కోర్టు ఈ వారెంట్ జారీ చేసింది. సత్తెనపల్లి పోలీసులు కోర్టు ఆదేశాల మేరకు అంబటిని హాజరుపరచనున్నారు, తద్వారా ఆయన విడుదల మరింత జాప్యం అయ్యే అవకాశం ఉంది. గుంటూరు ప్రిన్సిపల్ సబ్ కోర్టులో సత్తెనపల్లి పోలీసులు పీటీ వారెంట్ వేశారు. సత్తెనపల్లిలో సంక్రాంతి లక్కీ డ్రా పేరుతో అంబటి వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అంబటి నేతృత్వంలో లక్కీ డ్రా పేరుతో లాటరీ టికెట్ల విక్రయాలు జరిగాయి. సచివాలయ వలంటీర్స్ ద్వారా ఈ టికెట్ల అమ్మకాలు జరిగాయి. 2023లో సంక్రాంతి లక్కీ డ్రా లాటరీ టికెట్లు అమ్మకాలపై సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో పోలీసులు కేసు నవెదు చేయక పోవడంతో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర రావు సబ్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో అంబటి రాంబాబుపై 2023 జనవరి 16న సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నవెదైంది. ఈ లక్కీ డ్రా కేసులో తాజాగా పీటీ వారెంట్ జారీ అయింది. మూడు రోజుల క్రితం అంబటి రాంబాబుకు సంబంధించిన కేసులో పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. గతేడాది నవంబర్ 12న మెడికల్ కాలేజీల పీపీపీ వెడల్‌ను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన అంబటి. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని వెళ్లారు. ఈ ఘటనపై అప్పట్లోనే పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నవెదైంది. ఈ విషయంపై కేసు దర్యాప్తు జరుగుతోందని పోలీసులు పీటీ వారెంట్ తో ప్రస్తావించారు

## కెసిఆర్‌కు భయపడుతున్న రేవంత్

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జ్యోతినగర్ ఎస్‌ఆర్ హైస్కూల్లో కుటుంబ సభ్యులతో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బండి సంజయ్ మరోసారి విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేస్తున్నారో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ రెడ్డివి ఊకదంపుడు ప్రసంగాలు మాత్రమే అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు రేవంత్ భయపడుతున్నారా కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోరా అని మంత్రి ప్రశ్నించారు. అంతేకాకుండా రేవంత్ రెడ్డికి రాజకీయాల విద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని బండి సంజరు వ్యాఖ్యానించారు. యూరియా పక్కదారి పడుతున్నా ఏవిపట్టడం లేదా అని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ లో యూరియా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని విమర్శించడం తప్ప రాష్ట్రం ఏం చేస్తోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ద్రోహి అంటూ వ్యాఖ్యానించారు. టీవీల ముందు తప్ప రైతుల పట్ల బాధ్యత లేదా అని, యూరియా విద కనీసం సవిక్ష చేయరా అని నిలదీశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం రేవంత్



మున్సిపల్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మున్సిపల్ ఎన్నికల్లో కేంద్రమంత్రి బండి సంజయ్, కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.హుస్నాబాద్ లో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి పొన్నం. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొల్లాపూర్ లో ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి జూపల్లి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లు పోలీసు అధికారులతో పాటు పలువురు ప్రముఖులు వినియోగించు కున్నారు.

## ప్రతిపక్షం లేదని... అసెంబ్లీలో ఆవు కథలు చెప్పొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

కీసరపల్లి గ్రామంలోని సర్వే నం.29/8లోని 3.84 ఎకరాల భూమిని కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం‘ కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆవెదం తెలిపింది. నంద్యాల జిల్లాలో 1500 ఎకరాల భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట కోసం కేటాయించనున్నారు. ఎకరాకు ఏటా రూ.31వేల లీజ్ చెల్లించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆవెదించింది. ఆంధప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆవెదం తెలిపింది. ఇకపోతే అసెంబ్లీకి సంబంధించిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పాలనలో క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధిపై సీఎం స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రుల పనితీరు, ప్రవర్తనపై ఆయన స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. మంత్రులందరూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తప్పనిసరిగా అసెంబ్లీలో ఉండాలని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత తమ పేషీల్లో ఉండి ఎమ్మెల్యేల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అసెంబ్లీలో ‘ఆవు కథలు‘ చెప్పవద్దని, సమాధానాలు క్లుప్తంగా, అర్థమయ్యేలా ఉండాలని మంత్రులకు చెప్పారు. మాట్లాడే ప్రతి మాట బాధ్యతగా ఉండాలని హెచ్చరించారు.

## కాంగ్రెస్ దర్శకత్వంలో పని చేస్తున్న పోలీసులు

కాంగ్రెస్ ఎమ్మెల్యేల డైరెక్షన్లో పోలీసులు పనిచేయడం అప్రజస్వామిక చర్య అని,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయ పట్టును కోల్పోతామనే భయంతోనే ఈ అరాచకాలకు పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వ్యాఖ్యానించారు. బుధవారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలిసి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పోలింగ్ రోజున కూడా అనేక కేంద్రాల్లో బిజెపి కార్యకర్తలపై దాడులు చేసి, పోలింగ్ సెంటర్ల వద్ద నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ మా కార్యకర్తలు వెనుకడుగు వేయకుండా ధైర్యంగా నిలబడ్డారు. ఈ ఘటనలపై స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశామని చెప్పారు. డబ్బు, అధికారబలం, అధికార మదంతో గెలవాలని ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్య పాఠం చెప్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్‌ల వద్ద బహిరంగంగా, పోలీసుల సమక్షంలోనే, బూత్‌ల లోపల బయట విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ చేసింది. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ లేదా పోలీసుల నుంచి సరైన స్పందన రాలేదు. రాష్ట్రంలో స్టేట్ ఎలక్షన్ కమిషన్ నిజంగా పనిచేస్తుందా అనే అనుమానం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.నారాయణఖేడ్, సుల్తానాబాద్, చెన్నూరు, షాద్‌నగర్, మహబూబ్‌నగర్, ఖానాపూర్, సదాశివపేట్, ఎల్లంపేట్, వైరా, కొత్తగూడెం, నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బెదిరింపులు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. మక్తల్‌లో బిజెపి అభ్యర్థి మహదేవప్ప మరణం ఆత్మహత్య కాదు.కాంగ్రెస్ ప్రభుత్వ హత్యగానే మేం భావిస్తున్నాం. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిదీ అన్నారు . పోలీసులను అడ్డుపెట్టుకుని బిజెపి కార్యకర్తలపై దాడులు చేస్తే సహించబోం. బిజెపి కార్యకర్తలు ప్రతిఘటించి, ఎదురుతిరిగితే పరిస్థితులు దారుణంగా ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ)ను అశాస్త్రీయంగా విభజించిందని ఆరోపించారు. పోలింగ్ బూత్‌ల వారీగా బహిరంగంగా, పోలీసుల సమక్షంలోనే, పోలింగ్ బూత్‌ల లోపల బయటా విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ చేసింది. మీడియా సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ , ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్, జి.వెంకట్ రెడ్డి , సునీత , రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన... జలమండలి ఆపరేషన్ డైరెక్టర్లు

**మొదటి పేజీ తరువాయి...**

డైరెక్టర్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం జలమండలి డైరెక్టర్ ఆపరేషన్స్-1గా పని చేస్తున్న వినోద్ భార్గవను హైదరాబాద్ రీజియన్ కు ఆపరేషన్స్ డైరెక్టర్ గా నియమించారు.కొత్త విభజన ప్రకారం ఓ అండ్ ఎమ్(ఆపరేషన్ అండ్ మెయింటెన్) సీజీఎమ్ గా విధులు నిర్వర్తించిన పి.శ్రీనివాస్ రెడ్డిని మల్కాజిగిరి రీజియన్ కు ఆపరేషన్ డైరెక్టర్ గా నియమించి, సైబరాబాద్ రీజియన్ కు ఆపరేషన్స్ డైరెక్టర్‌గా, ఓ అండ్ ఎమ్ సీజీఎమ్ గా ఉన్న నారాయణను నియమించారు. దీంతో పాటు మూడు రీజియన్ లలో ఉన్న జలమండలి పరిధిని మొత్తం 12 జోన్లగా విభజించి జోన్ కి ఇంచార్జి ఆఫీసర్ గా చీఫ్ జనరల్ మేనేజర్లను నియమించారు. ఇప్పటి వరకు జలమండలి చీఫ్ జనరల్ మేజర్లుగా పని చేస్తున్న వినోద్ భార్గవ, నారాయణ, ప్రభు, పి. శ్రీనివాస్ రెడ్డి, నాగేంద్ర కుమార్, ఆనంద్ నాయక్ లతో పాటు చీఫ్ జనరల్ మేనేజర్ గా ఉన్నారు.వీరితోపాటు జనరల్ మేజర్లగా పని చేస్తున్న ప్రభాకర్ రావు, జాన్ షరీఫ్, సంతోష్ కుమార్, సుబ్రహ్మణ్యంలను ఇంచార్జి చీఫ్ జనరల్ మేనేజర్లు గా నియమితులయ్యారు.

# పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

## - పోలింగ్ సరళి సందర్శన





**సిరిసిల్ల/వేములవాడ, ఫిబ్రవరి -11 ప్రజా దివాస్** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోనిఇప్పలపల్లి ప్రాథవి ుక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి.. అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.



అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు.పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే**



**వేములవాడ, ఫిబ్రవరి - 11: ప్రజా దివాస్** మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను బుధ్వారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, భక్తుల ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు తదితర అంశాలను వారు పరిశీలించి, జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు.వీఐపీ దర్శనాల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.పరిశీలనలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, ఈఈ రాజేష్, ఆర్అండ్బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టీపీఓ అన్సార్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు: జిల్లా ఎస్పీ





**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 11 ప్రజా దివాస్** జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రశాంతంగా, కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా సిరిసిల్ల,వేములవాడ మున్సిపాలిటిల పరిధిలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ గారు సందర్శించి,అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... .ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకో ఎలని సూచించారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జంగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారుల కు మరియు సిబ్బందికి ఎస్పీ గారు భద్రత పరమైన పలు సూచనలు చేశారు. ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ గారు సూచనలు చేశారు.


# వల్లంపట్ల గ్రామాభివృద్ధిలో సరికొత్త అధ్యాయం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 11 ప్రజా దివాస్** మహిళా సాధికారతకు ఎమ్మెల్యే గారి భారీ కానుక! మన వల్లంపట్ల గ్రామం ప్రగతి పథంలో మరో మైలురాయిని చేరుకుంది! మన కష్టసుఖాలు తెలిసిన నాయకుడు, నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మన గౌరవ మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ గారు వల్లంపట్ల గ్రామ మహిళల చిరకాల వాంఛను నెరవే ర్చా రు.గ్రామంలోని మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి, వారి సమావేశాలు మరియు శిక్షణా కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా స్వయం సహాయక సంఘం భవనాన్ని (రూ+ దీబఊశ్రీఎఊఅస్త్రలి శ్రీ మంజూరు చేయడం జరిగింది.గౌరవ ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు, మన గౌరవ సర్పంచ్ శ్రీ నేరెళ్ళ విజయ్ గౌడ్ గారి ఆద్వర్యంలో ఈ రోజు అత్యంత వైభవంగా నూతన భవన నిర్మాణానికి ముగ్గు పోసి (భూమి పూజ) పనులను ప్రారంభించడం జరిగింది. గ్రామ అభివృద్ధిలో ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:ఈ అభివృద్ధి వేడుకలో ాావీజ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ాజేష్ , పంచాయతీ కార్యదర్శి తిరుపతి , మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు కట్ట సౌమ్య, ాూజూ మాజీ చైర్మన్ గజ్జెల రాజశేఖర్, వార్డు సభ్యులు నరేందర్, రుచిత, సులోచన,వెన్నెల, మధు,రాజశేఖర్, నాగరాజు, రాజేశ్వరి (జజ ), జూ



లు శ్రీనివాస్, అంజలి,స్థల దాత. కట్ట శ్రీకాంత్ రెడ్డి,నా య కులు ఎలుక అనిల్,నాయిని రమేష్,కొత్తపెల్లి తిరుపతి, భూంరెడ్డి మరియు గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు .వల్లంపట్ల గ్రామానికి ఇంతటి గొప్ప భవనాన్ని మంజూరు చేసి, గ్రామ రూపురేఖలు మారుస్తున్న మన ప్రియతమ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ. గారికి, స్థలదాత కట్ట శ్రీకాంత్ రెడ్డి గారికి.. గ్రామస్తులందరి తర పున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.ప్రజా ప్రతినిధులు, అధికారులు మరి యు గ్రామ ప్రజల సమిష్టి కృషితో వల్లంపట్లని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం!

# వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 11 ప్రజా దివాస్** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలోఈడీఎం శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్





**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -11 ప్రజా దివాస్** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, నెహ్రూనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరా నగర్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని, హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను పరిశీలించారు. పరిశీలనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన డిఎంహెచ్ఓ రామారావు

## - వైద్య సేవలపై సంతృప్తి



**కారేపల్లి, ఫిబ్రవరి 11** కారేపల్లి ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డిఎంహెచ్ఓ) డా. రామారావు ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు విధానం, టీకాల నిల్వ మరియు నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. డి ఎం హెచ్ ఓ సందర్శన సందర్భంగా ఆసుపత్రిలోని అవుట్‌పేషెంట్ (ఓపీ) రిజిస్టర్లు, ఇన్‌పేషెంట్ నమోదు పుస్తకాలు, మందుల స్టాక్ రిజిస్టర్లు తదితర పత్రాలను పరిశీలి ంచారు. అలాగే కోల్డ్‌చైన్ పద్ధతిలో వ్యాక్సిన్లు సక్రమంగా నిల్వ చేస్తున్నారా అనే అంశాన్ని కూడా స్వయంగా తనిఖీ చేశారు.అనంతరం వైద్య సిబ్బందితో సమావేశమై ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యతపై సూచనలు ఇచ్చారు. టీకాలు సమయానికి ఇవ్వడం, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.పరిశీలన అనంతరం ఆసుపత్రి నిర్వహణపై డిఎంహెచ్ఓ రామారావు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నందుకు వైద్య సిబ్బందిని అభినందించారు.ఈ సందర్శనతో ఆసుపత్రి సిబ్బంది మరింత ఉత్సాహంతో సేవలందించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యులు బి. సురేష్, రత్న మనోహర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# క్యా తనపల్లి మున్సిపల్ ఎన్నికలలో హోరా హోరి తలపడిన అధికార ప్రతిపక్ష పార్టీలు

- గెలుపు పై ధీమా, ఇక చైర్మన్ పీఠంపై గురి
- లక్షల్లో ఖర్చుపెట్టిన అభ్యర్థుల్లో గెలుపు పై ఆందోళన
- టికెట్ రానీ అభ్యర్థులు పార్టీ అభ్యర్థులకు వెన్నుపోటు పొడిచారా?
-పోలైన ఓట్లలో తమ ఓట్లు ఏన్ననే లెక్కలు పెడుతున్న అభ్యర్థులు



**క్యాతనపల్లి జనవరి11 ప్రజా దివాస్ప్రతినిధి** స్థానిక మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో అధికార, ప్రతిపక్ష పార్టీ ల నుండి పోటీ చేయడానికి పెద్ద ఎత్తున అభ్యర్థులు ముందుకు రావడంతో వివిధ పార్టీలకు అభ్యర్థులను నిర్ణయించుకోవడంలో పెద్ద సమస్యగా మారింది కొంతమంది అభ్యర్థులు పార్టీ టికెట్ ఆశించి రాకపోవడంతో స్వతంత్రగా బరిలో నిలిచారు ఈసారి యువకులు కూడా చాలా మంది పోటీలో నిలిచారు ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, తెలంగాణ జాగృతి నుండి, కొంతమంది స్వతంత్ర అభ్యర్థులు బిఆర్ఎస్ సిపిఐ ఉమ్మడిగా ఎన్నికల బరిలో నిలిచారు అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తించారు ఓటర్లను ఆకర్షించడానికి వివిధ మార్గాలలో తమదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహించారు ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి వివిధ మార్గాలను ఎంచుకున్నారని ఏ మార్గం మంచి ఫలితాన్ని ఇస్తోందని అంచనాలలో అభ్యర్థులు ఉన్నట్లు సమాచారం ఎన్నికల ముందు రోజు వివిధ వార్డుల్లో ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని అధికార ప్రతిపక్ష పార్టీ సభ్యులు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు అధికార పార్టీ కాంగ్రెస్ క్యాతనపల్లి పీఠాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని మంత్రి నాయకులు, కార్యకర్తలు సర్వ శక్తులు ఒడ్డారని తెలుస్తుంది ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ ఈ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకునీ ఎలాగైనా కాంగ్రెస్ పార్టీకి జలక్ ఇవ్వాలని చైర్మన్ పీఠాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని వివిధ ప్రణాళికలు రచించింది

**టికెట్ రాని అభ్యర్థులు పార్టీ అభ్యర్థులకు సహకరించారా?**

టికెట్ ఆశించి బంగపడిన కొంతమంది అభ్యర్థులు స్వతంత్రంగా ఎన్నికల బరిలో నిలిచారు మరి కొంతమంది నాయకుల ఒత్తిడితో విత్ డ్రా చేసుకోవడం జరిగింది విత్ డ్రా చేసుకున్న అభ్యర్థులు సొంత పార్టీ అభ్యర్థులకు ఎంత మేరకు సహకారం అందించారనేది ప్రశ్నార్థకంగా మారింది 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సురేష్ సొంత పార్టీ అభ్యర్థికి కాకుండా ఇతర పార్టీ అభ్యర్థికి సహకరిస్తున్నాడననే ఆరోపణతో డిసిసి అధ్యక్షుడు తనపై చేయి చేసుకున్నాడని సురేష్ రోడ్డుపై బైఠాయించాడు

**ఓటర్లు తాయిలాలకు లొంగరా అభ్యర్థులను చూసి ఓటేశారా?**

బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలతో పాటు కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల్లో స్థానిక సమస్యలే ప్రధాన పాత్ర నిర్వహిస్తాయి వార్డుల్లో ఉన్నటువంటి వివిధ సమస్యలు డ్రైనేజీ, తాగునీటి, వీధి దీపాలు, రోడ్లు, వంటి సమస్యలపై ఓటర్లు ప్రధానంగా దృష్టి పెట్టారా లేదా వివిధ తాయిలాలకు ఆకర్షితులయ్యారా అనేది ప్రశ్నార్థకంగా మారిందని విశ్లేషకుల అంచనా ఇక అందరి దృష్టి 13వ తేదీన జరగబోయే కౌంటింగ్ పైనే కౌంటింగ్ తర్వాత ఏ పార్టీకి మెజార్టీ రాకపోతే క్యాంపు రాజకీయాలు కొనసాగుతాయా అని క్యా తనపల్లి ప్రజల చర్చించుకుంటున్నట్లు తెలుస్తుంది

## పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన న్యాయవాది



**ధర్మారం, ఫిబ్రవరి 11 ప్రజా దివాస్:** ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అడ్వకేట్ ఆకారి రాజేశం బుధవారం పరీక్ష ప్యాడ్లు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా చదివి అత్యధిక శాతం మార్కులు సాధించాలని అన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దేవరాజ్, రజిత పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జనం బాట కార్యక్రమం



**ధర్మారం, ఫిబ్రవరి 11 ప్రజా దివాస్:** ధర్మారం మండలం ఖిలావన పర్తి గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో బుధవారం "జనంబ ాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 9, 10వ వార్డులను సందర్శించి తాగునీరు, కరెంట్, వీధి విద్యుత్ దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, పింఛన్లు తదితర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతె కావ్య వెంకటస్వామి, వార్డు సభ్యులు తొట్ల లక్ష్మీ, జెంగిలి గట్టుస్వామి, వీవోలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్ పై భాజపా జెండా ఎగరబోతుంది..



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11 ప్రజా దివాస్** మరో రెండు రోజుల్లో వెలువడనున్న మున్సిపల్ కార్పొరే షన్ ఫలితాలలో అత్యధిక మెజారిటీ స్థాయిలో ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్ పై భాజపా జెండా ఎగరబోతుందని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఎమ్మెల్యే దంపతులు నగరంలోని హరిచరణ్ మార్వాడి పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలలోకి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మన ఇందూరు-మన మేయర్ నినాదంతో ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ముందుకెళ్లిన భారతీయ జనతా పార్టీ కి నగరంలోని అన్ని డివిజన్ లోని ప్రజలు భాజపాకు మద్దతు తెలిపారని ఆయన అన్నారు. మెజారిటీ స్థాయిలో అన్ని డివిజన్ లలో ప్రజలు కమలం పువ్వు కు ఓటు వేసి పార్టీ తరఫున నిలిచారని ఆయన అన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## ఒక్క రోజు సమ్మెకు దూరంగా ఉండండి లక్ష్య సాధనలో సహకరించండి

**- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**




**ఫిబ్రవరి 11 భద్రాద్రి కొత్తగూడెం ప్రజా దివాస్:** ఈ నెల 12వ తేదీన జాతీయ సంఘాలు తలపెట్టిన ఒక్క రోజు టోకెన్ సమ్మెకు సింగరేణి ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు దూరంగా ఉండాలని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో ఉత్పత్తి లక్ష్యాలు సాధించే దిశగా సింగరేణి వెళుతున్న ఈ తరుణంలో సమ్మెల వలన ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుంది. పైగా సమ్మె డిమాండ్లు సింగరేణి సంస్థ పరిధిలోనివి కావు, సింగరేణి సంస్థ పరిష్కరించే సమస్యలు కావు, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలైతే చర్చల ద్వారా పరిస్కరించుకొనే అవకాశం ఉండేది. అవి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పరిష్కరించే సమస్యలు.కావున విజ్ఞులైన సింగరేణి ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ వాస్తవాన్ని గ్రహించి సమ్మెకు దూరంగా ఉండాలని వారు కోరారు. అలాగే 2025-26 వార్షిక లక్ష్యాల సాధనకు దాదాపుగా 49 రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపు కొంత వెనుకబడి ఉన్నాము. ఉత్పత్తి లక్ష్యాలు సాధన కుంటూ పడకుండా బిటిపిఎస్ కు, హెవీ వాటర్ ప్లాంట్ మరియు అనేక పరిశ్రమలకు మనం సరఫరా చేస్తున్న బొగ్గు రవాణాలో ఆటంకం కలుగకుండా ఉండాలంటే పైగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుపడానికి సమ్మేలకు దూరంగా ఉండాలి.

**ఒక్క రోజు సమ్మె వల్ల కలిగే నష్టాలు**

**కంపెనీకి కలిగే ఉత్పత్తి నష్టం సుమారు రూ.77 కోట్లు**

**కార్మికులు కోల్పోయే వేతనాలు సుమారు రూ. 12 కోట్లు**

2024 -25 ఆర్థిక సంవత్సరంలో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగింది. తద్వారా లాభాల బోనస్, పీఎస్ఆర్ బోనస్ ఉద్యోగులకు చెల్లించడం జరిగింది. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతుంది.ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మనం 49 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాము. మిగిలిన 23 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్య సాధనకై ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రెండు నెలలు ప్రతి రోజు శ్రమించాల్సింది ఉంటుంది.మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 114.90 లక్షల టన్నులు సాధించుటకు ఈ సమ్మె చేయుట వలన ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నది. మన మణుగూరు ఏరియాలో ఇప్పటికే బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనాలు 6.97 లక్షల టన్నులు వెనుకబడి యున్నాము. కావున, సింగరేణి ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈనెల 12వ తేదీన జాతీయ సంఘాలు తలపెట్టిన ఒక్కరోజు టోకెన్ సమ్మెలో పాల్గొనకుండ యధావిధిగా తమ తమ విధులకు తప్పక హాజరుకావాలని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ కోరారు.

## సర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు



**ధర్మారం, ఫిబ్రవరి 11 ప్రజా దివాస్:** ధర్మారం మండలం కమ్మర్ఖాన్‌పేట గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యంలో బుధవారం మిషన్ భగీరథ పనులు చేపట్టారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా పైప్‌లైన్ పనులు జరుగుతున్నాయి. అలాగే గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెరిగిన పెద్ద చెట్ల కొమ్మలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**ఫిబ్రవరి 11 భద్రాద్రి కొత్తగూడెం ప్రజా దివాస్:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కొత్తగూడెం,ఇల్లందు అశ్వరావుపేటలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇల్లందులో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తును పరిశీలించారు.మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి - సర్పంచ్ కొత్తూరు లక్ష్మి మొండయ్య



**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 11 ప్రజా దివాస్** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వ లేకుండా చూడాలని అంకంపల్లె సర్పంచ్ కొత్తూరు లక్ష్మీ మొండయ్య అన్నారు బుధవారం గ్రామంలో దోమల నివారణ కొరకు పాగింగ్ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దోమల నివారణ కొరకు గ్రామంలో పిచికారి చేయిస్తున్నామని తద్వారా దోమలు ప్రబలకుండా ఉంటాయన్నారు గ్రామంలోని ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల వలన జ్వరాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు దోమల నివారణ కొరకు రసాయనాలు పిచికారి చేస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కార్యదర్శి ఉన్నారు

## నరసింహస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక



**ధర్మారం, ఫిబ్రవరి 11 ప్రజా దివాస్** ధర్మారం మండలం న్యూ కొత్తపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీని బుధవా రం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నందాల మల్లేశం, అధ్యక్షు లుగా ఉత్తెర్ల సురేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆగిడి వెంకటేష్, ఉపాధ్య క్షు లుగా తాళ్ల తిరుపతి, ఉత్తర్ల మల్లేశం, ఐతరవేణి రమేష్, కోశాధికారిగా మాదాని కుమారస్వామి, కార్యదర్శులుగా ఉత్తెర్ల శ్రీనివాస్ (తండ్రి పోచయ్య), ఉత్తెర్ల శ్రీనివాస్ (తండ్రి గాలయ్య), నందాల లచ్చయ్య, సంయుక్త కార్యదర్శిగా ఐలవేని మహేందర్, రాగుల సతీష్, కార్యవర్గ సభ్యులుగా జెట్టి రమేష్, రాములు, లచ్చయ్య, నల్లల శంకర్, ఉత్తర్ల శ్రీనివాస్, లచ్చయ్య, రాగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.